## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఏం.సత్యనారాయణమూర్తి

## సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య.238/2016

తీర్పు:

I అదనపు జిల్లా జడ్జి, ఖమ్మం వారు ఐ.ఏ.నెం.1272/2014 లోని ఏం.ఏ.టి.ఓ.పి.సంఖ్య.16/2004లో 19-10-2015 తేది నాడు జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ, ఈ రివిజన్ దాఖలు చేయబడెను. ఎం.వి.ఓ.పి. సంఖ్య.16/2014లో జారీ చేయబడిన 12-01-2009 తేది నాటి అబెట్ మెంట్ ఉత్తర్వును కొట్టివేయవలసినదిగా, సి.పి.సి.లోని ఆర్డర్ 22, రూల్ 9 మరియు సెక్షన్ 151 క్రింద దాఖలు చేసిన పిటిషన్ను I అదనపు జిల్లా జడ్జి గారు కొట్టివేసిరి.

సయ్యద్ అఫ్జల్ అను వ్యక్తి ఎం.వి.ఓ.పి.సంఖ్య.16/2004 దాఖలు చేసి మోటారు వాహన చట్టములోని సెక్షన్ 166 క్రింద రూ.2,50,000/-ల నష్టపరిహారము కోరెను. అతడు తన కుమారుడు ఇక్బాల్ మరియు ఒక న్యాయవాదితో కలసి తేది.16-06-2013న కారులో ప్రయాణించు చుండగా డ్రైవరు దూడుకుగా మరియు నిర్లక్ష్యను గా వాహనమును నడుపుట వలన కారు అదుపు తప్పి, ఒక గోడకు గుద్దుకొనగా, క్లెయిమ్ పిటిషనర్, అతని కుమారుడు మరియు న్యాయవాది గాయముల పాలైరి.

ఇన్సూరెన్స్ (భీమా) కంపెనీ, క్లెయిమ్ పిటిషనుకు కౌంటర్ ను దాఖలు చేసిరి

కేసు విచారణకు వచ్చినపుడు ఎవరూ హాజరు కాలేదు. అందువలన కేసును కొనసాగించలేదన్న కారణములో తేది.05-01-2007 నాడు పిటిషన్ కొట్టివేసిరి. చాలా

సంవత్సరముల తర్వాత, పిటిషనర్లు మరణించినారని, వారసులుగా రికార్డులో వచ్చుటకు

పిటిషన్ దాఖలు చేసిరి. అసలు క్లెయిమెంట్ అఫ్జల్, తేది.05-01-2007న పిటిషన్ ను కొట్టివేసిన సమయములో బ్రతికే ఉన్నారు. అందువలన ఆ సమయములో అసలైన క్లెయిమెంట్ జీవించి ఉన్నందున ప్రతివాదులు చనిపోయినతని వారసులుగా రికార్డులోనికి వచ్చుటకు అర్హులు కారు.

పిటిషనర్లు పిటిషన్ వేయుటలో జరిగిన జాప్యమును మాఫీ చేయవలెనని ఐ.ఏ.సంఖ్య.1185/2011ను దాఖలు చేసెను. ఓ.పి.ని యధాస్థితిని తెచ్చుటకు ఐ.ఏ.నెం.199/2014ను దాఖలు చేసెను. వారసులను రికార్డులోనికి తెచ్చుటకు వేసిన పిటిషను లో జరిగిన జాప్యమును మాఫీ చేయుటకు ఐ.ఏ.సంఖ్య.1101/2014ను దాఖలు చేసెను. ప్రస్తుత పిటిషన్ ను అబెట్ మెంట్ ఉత్తర్వును కొట్టివేయవలసినదిగా కోరుచూ దాఖలు చేసెను. పిటిషనర్లు పూర్వము పిటిషన్ను కొట్టివేసినట్లుగా వారికి తెలియదని చెప్పుటనూ బట్టియూ, వారు తగిన సమయములో పిటిషన్ దాఖలు చేయకుండా నిరోధించే ఎలాంటి కారణము లేదనియూ, తగిన సమయములో కేసు విచారణకు కొనసాగించుటలోని విఫలమగుటకు వారికి సరియైన కారణము మున్నదనే భావన ట్రిబ్యూనల్ వారికి కలిగించని కారణముతో ట్రిబ్యునల్ వారు పైన చెప్పిన

పిటిషన్ ను కొట్టివేసిరి. కావున ఎటువంటి మెటిరియల్ లేకుండా, అబెట్ మెంట్ ఉత్తర్వును కొట్టివేయలేమని తీర్మానించిరి.

పిటిషనను కొట్టివేసిన సమాచారము వారికి తెలియదని, పిటిషనర్లు చెప్పిన కారణమును నమ్ముచూ, పిటిషనర్లు పిటిషన్లు దాఖలు చేయుటలో జరిగిన జాప్యమును

మాఫీ చేయుట కొరకు వేసిన పిటిషన్లనూ ఓపిని పునరుద్ధరణకు వేసిన పిటిషన్ను



అమోదించినట్లుగా రికార్డు ద్వారా చూపబడెను. ట్రిబ్యునల్ వారు, అట్టి కారణమును ఆమోదించినపుడు, ప్రస్తుత పిటిషన్ ను కూడా అదే కారణముతో దాఖలు చేసిన అబెట్ మెంట్ ఉత్తర్వును కొట్టివేయవల్సినదిగా దాఖలైన పిటిషన్ను ట్రిబ్యునల్ కొట్టివేయుట ఆమోదయోగ్యము కాదు.

అందువలన, ఐ.ఏ.సంఖ్య.1272/2014లోని ఎం.వి.ఓ.పి.నెం. 16/2004 ట్రిబ్యునల్ వారు చేసిన ఉత్తర్వు దోష పూరితము కాబట్టి ఉత్తర్వు కొట్టి వేయబడెను.ఫలితముగా ఐ.ఏ.సంఖ్య.1272/2014లోని ఎం.వి.ఓ.పి. సంఖ్య.16/2014 ను ఆమోదించడమైనది.

ఫలితముగా, ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు ఆమోదించబడెను.ఖర్చులు లేవు.

ఈ రివిజన్ పరిష్కరించబడినందున పెండింగ్ లో ఉన్న ఇతర పిటీషన్లుంటే, అవి

కూడా పరిష్కరించబడెను.

న్యాయమూర్తి ఎం.సత్యనారాయణ మూర్తి

తేదీ.14-10-2016